





# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం| 09 డిసెంబరు 2025

పేజీలు 8

కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ : కర్నూలు జిల్లావ్యాప్తంగా రానున్న పదో తరగతి పరీక్షలలో జిల్లా విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి నేతృత్వంలో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్‌పాల్ పర్యవేక్షణలో వందరోజులు ..వంద మార్కులు..ప్రతి విద్యార్థి లక్ష్యమం టూ..నూతన సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.జిల్లాలోని 361 ప్రభుత్వ పాఠశాలలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి అధికారిని నోడల్ అధికారిగా నియమించారు. మిగతా 2లో

- పది పరీక్షల ఉత్తీర్ణత శాతం పెంపు పై విద్యాశాఖ నూతన ఆలోచనలు
- 361 పాఠశాలలకు ప్రత్యేక పర్యవేక్షకులు
- జిల్లా కలెక్టర్,ఎస్పీ,జేసీలతో సహా ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక అధికారులే

## వంద రోజులు..వంద మార్కులే..

# ప్రతి విద్యార్థి లక్ష్యం..!


స్టడీ అవర్‌ను పరిశీలిస్తున్న డిఈఓ (ఫైల్‌ఫోటో)

- తమ్ముళ్ల తలోమాట
- అడక్కుండానే అమ్మ ఎలా అన్నం పెడుతుందన్న..ప్యాలకుర్తి
- ఎమ్మిగనూరు జిల్లా ఎందుకు కాకుడదు..బివి
- శాసనసభలో భాజాపా ఎమ్మెల్యే పార్థ కోరలేదంటారా..!!
- జేఏసీ నిరసనకు మద్దత్తుగా అన్ని పార్టీలు మద్దత్తు
- ఇంఛార్జ్ మంత్రి,జిల్లా మంత్రితో బాబు చర్చిస్తానన్న చంద్రబాబు
- హరివాణం మండలంలో సరిచేస్తారా..మరో మండలంగా పెద్దతుంబళం ఇస్తారా..?

ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి నేతలు తలోమాట మాట్లాడుతూ ఆదోని జిల్లా అందని ద్రాక్షగానే మిగిలి పోతుందా అనే సాంకేతాలతో తికమక పట్టిస్తున్నారు. ఏకంగా ఆదోని జిల్లా డిమాండ్‌తో ఏర్పడిన జేఏసికి పార్టీలకు అతీతంగానే మద్దతు ఇస్తున్న అప్పి పార్టీల నాయకులు తలోమాట మాట్లాడుతూ ఆదోని జిల్లా చెయ్యాలనే డిమాండ్‌ను అటకెక్కించేట్టు కనిపిస్తుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకునేలాచేస్తున్నారు.జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి, నిధులు విడుదల కోరుతూ ఆదోని కూటమి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మిగతా 2లో

# ఆదోని జిల్లా పై "తికమక"




### కాపు,బీసీ భవనాల నిర్మాణాలను

# పూర్తి చేసేందుకు కృషి

- నగరంలో ట్రాఫిక్ సమస్యలకు చర్యలు తీసుకుంటున్నాం
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్

కర్నూలు, మేజర్‌న్యూస్ : సొంత నిధులతో కాపు, బిసి భవనాల నిర్మాణాలను పూర్తి చేయడానికికృషి చేస్తున్నామని పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని బి క్యాంపులో ముందుగా కాపు భవనం, బిసి భవనాల పునఃనిర్మాణానికి మంత్రి టీజీ భరత్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014లో అప్పటి టిడిపి ప్రభుత్వం కాపు, బిసి భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టిం దని నిధులు కేటాయించి నిర్మాణాలు బేస్ లెవెల్ స్థాయికి తీసుకురావడం జరిగిందన్నా రు.2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ పనులను అర్థాంతరంగా ఆపివేయడం, నిధులు మిగతా 2లో


భూమి పూజ చేస్తున్న మంత్రి టీజీ భరత్

# నగరాభివృద్ధికి పెద్దపీట

- స్థాయి సంఘం కమిటీని బహిష్కరించిన సభ్యులు
- వాయిదాపడ్డ సమవేశం



కర్నూలు కార్పొరేషన్ ఫోటో

కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ : నగరాభివృద్ధికి పెద్దపీట వేసినట్లు నగరపాలక సంస్థ స్థాయి సంఘం చైర్మన్, మేయర్ బివై రామయ్య అన్నారు. సోమవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. నగరంలో పలు అభివృద్ధి పనుల కోసం జరగాల్సిన ఆమోదాన్ని స్టాండింగ్ కమిటీ సభ్యులు బహిష్కరించారు. మిగతా 7లో

### పాములపాడు వద్దు ..

# హైవే ముద్దు..!

- పాములపాడులోకి నిరాకరిస్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సులు
- రాత్రి సమయాల్లో తీవ్ర ఇబ్బందులు
- ఆత్మకూరు హైదరాబాద్ బెంగళూరు సర్వీస్‌లు కూడా అదే బాట..!!

2లో



ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఆర్డీనరీ ఆర్టీసీ బస్సులు

### ఐగాట్ కర్మయోగి ద్వారా

# ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఐగాట్ కర్మయోగి యాప్ ముఖ్య భూమిక పోషిస్తోందని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ భవనంలో ప్రజా అర్జీల స్వీకరణ అనంతరం పలు శాఖల అధికారులతో ఆమె మిగతా 7లో


పలు శాఖల అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

## కాపు, బీసీ భవనాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించకపోవడంతో కాపు, బిసిల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. 2024లో ఎన్నికల సమయంలో ప్రచారానికి ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో దట్టమైన చెట్ల పొదలు, గుంతలతో ఉన్నదని అప్పుడే వారికి ఈ రెండు భవనాలు పూర్తి చేసే చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేశానన్నారు. ఆ వాగ్ధానం మేరకు ఇప్పుడు కాపు భవన నిర్మాణం నిమిత్తం రూ. 1కోటి50లక్షలు బిసి భవనానికి రూ. 2కోట్లు టీజీవి సంస్థల ద్వారా నిదులు కేటాయించి 8నెలల్లో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిఎం చంద్రబాబునాయుడు కెప్టెన్‌గా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలియజేశారు. మంత్రులుగా మేము కేంద్ర ప్రభుత్వ మంత్రులతో సమావేశాలు నిర్వహించుకుని రాష్ట్రానికి చేయాల్సిన అభివృద్ధికి తీవ్రమైన కృషి చేస్తున్నామని తెలిపారు. కాపు భవనం పూర్తయిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేత ప్రారంభోత్సవం చేయిస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర అభివృద్ధి స్థిరమైన ఎక్కువ కాలం ఉండే ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. కర్నూలు పట్టణంలో రోడ్లను అభివృద్ధి చేస్తూ అవసరమైన ప్రదేశాల్లో రోడ్లు వెడల్పు చేస్తూ ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న సేవలు గుర్తుంచుకుని, ప్రభుత్వానికి అన్ని విధాలుగా ఎల్లప్పుడు అండగా ఉండి ఆశీస్సులు అందించాలని కోరారు.కాపు, బిసి నాయకులు నారాయణరెడ్డి, డా. కుళ్ళాయప్ప, పత్తి ఓబులయ్య, లక్ష్మన్న, రవి, రామకృష్ణ,సోమశేఖర్, జనసేన జిల్లా అధ్యక్షులు చింతామోహన్, ఆర్కెటిక్ రఘునాథ్ రెడ్డి, అడ్వకేట్ శ్రీధర్, నక్కలమిట్ల శ్రీనివాసులు, రాంబాబు, రామకృష్ణ, బీసన్న, బిసి వెల్ఫేర్ అధికారిని ప్రసూన, బిసి కార్పొరేషన్ ఈడి జాకీర్, పాల్గొన్నారు.

## క్రీడల కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**పాణ్యం,మేజర్‌న్యూస్ :** పాణ్యం మండలం నెరవాడ సమీపంలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడల కరపత్రాలు – 2025ను ఆవిష్కరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12, 13వ తేదీలలో నిర్వహించే శాంతిరామ్ మహాసంగ్రామం గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రెడ్డి ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో బాలుర విభాగంలో క్రికెట్, వాలీబాల్, పుట్‌బాల్, బ్యాడ్మింటన్ పోటీలు, బాలికల విభాగంలో క్రికెట్, త్రోబాల్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, 100 మీటర్ల పరుగు పోటీలు, షాట్‌పుట్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు వివిధ విభాగాల మధ్య జరుగుతాయని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసా పత్రం, మెడల్స్ ట్రోఫీలను, క్యాష్ ప్రైస్ ఇస్తున్నట్లు ప్రకటించారు. వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్ ఇన్ఫినిటీ కంపెనీ ఆపాలి..

**లింగాలపల్లె బుక్కాపురం గ్రామాల రైతులు ఆందోళన...**

**డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందించిన రైతులు...**

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లింగాలపల్లె బుక్కాపురం గ్రామ సరిహద్దు ప్రాంతాలలోని సర్వేనెంబర్241లో నాలుగు ఎకరాల 50 సెంట్ల పొలం కలదు, అందులో ఎమ్మెస్ ఇన్ఫినిటీ కంపెనీ వారు సిల్క శాండు మైనింగ్ కొరకు రైతులతో ఈనెల ఆరవ తేదీన లింగాల పల్లె బుక్కాపురం గ్రామ రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. రైతులందరూ అధికారుల సమక్షంలోనే దానిని వ్యతిరేకించారు. సోమవారం మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయం ముందు బుక్కాపురం లింగాలపల్లె గ్రామ రైతులు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ గురు స్వామి రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గో బ్యాక్ గో బ్యాక్ ఎమ్మెస్ ఇన్ఫినిటీ కంపెనీ అంటూ పెద్ద నినాదాలు చేశారు. సిల్క శాండు పనినీ జరపకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పి. రామచంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, బి.శంకర్ రెడ్డి, మధు, ఓజ పుల్లయ్య, అయ్యన్న, నారాయణ, చిన్న మద్దిలేటి, నాగ కృష్ణుడు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లాపై "తికమక"

(మొదటి పేజీ తరువాయి)

ఏకంగా శాసనసభలో ఆదోని జిల్లాగా ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో గత వైకాపా పాలకులు 13 జిల్లాలను పార్లమెంట్ కేంద్రంగా మరో 13జిల్లాలను పెంచుతూ 26 జిల్లాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 26 జిల్లాలకు మరో ఆరు జిల్లాలు చేర్చి 32 జిల్లాల ప్రతిపాధన తీసుకొచ్చారు. ఇంతలోనే మూడు జిల్లాలు పెంచుతున్నట్లు తేల్చేశారు. దీంతో రాయల సీమలో మదనపల్లెతో పాటు ఆదోని జిల్లా చేసి కరువు చాయలు తరిమెయ్యాలనే డిమాండ్ పెరిగింది. ఆదోని జిల్లా చెయ్యాలని డిమాండ్‌తో దాదాపు నెల రోజులుగా జేఏసి నాయకులు ఆదోని కేంద్రంగా కోట్ల విజయబాస్కరరెడ్డి కూడలిలో నిరసనకు దిగారు. వారికి మద్దతుగా అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్చంద సంస్థలు మద్దతు పలుకుతూనే వస్తున్నారు. అయితే ఆదోని జిల్లా సాధ్యపడదని ఆదోని మండలం 47 గ్రామాలతో ఉన్న పెద్ద మండలం కావున హరివాణం మండలం కొత్తగా ఏర్పాటు చేసి 17 గ్రామాలను అందులే చేర్చే చర్యలు తీసుకున్నారు. ఇంతలోనే పెద్దతుంబలం మండలం చెయ్యాలనే డిమాండ్ కూడా తెరపైకి వచ్చింది.రో పక్క ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి విలేఖర్ల సమావేవంలో ఎమ్మిగనూరు జిల్లా ఎందుకు చెయ్యకూడదు. అది నా డిమాండ్ అంటూ ఘాటుగానే డిమాండ్ చేశారు, ఈ నేపద్యంలో ఆదోని జిల్లా అనే మాటను మరుగున వేసే కుట్రలు జరుగుతున్నాయని రాజకీయ విశ్లేషకుల వాదన వినిపిస్తుంది.

శాసన సభలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆదోని జిల్లాను ఇవ్వాలన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు ప్యాకుర్తి తిక్కారెడ్డి ఆదోని జిల్లా జేఏసి నరసన దీక్షలో అడకుండా అన్నం అమ్మకూడా పెట్టదు అంటూనే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ నుండి జిల్లా డిమాండ్ ఉన్న విషయం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నట్టు తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని అసహనం వ్యక్తం చేసుకునే దుస్థితికి తెచ్చుకున్నారు. ఇంతలోనే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జిల్లాలో ఎమ్మిగనూరుకు మంత్రాలయం, ఆదోని , పత్తికొండ ప్రాంతాలు దగ్గరలో ఉన్న నేపద్యంలో ఎమ్మిగనూరును జిల్లా చెయ్యాలని అధిష్టాం దృష్టికి తీసుకెళ్లడం జరుతుందన్న మాటలతో నేతల మధ్య సయోధ్యలేక జిల్లా పశ్చిమ వాసులను అంతా తికమక పట్టిస్తున్నారని గుసగుసలు ఆడుతున్నారు.

**చంద్రబాబుకు అమాత్యుల నివేధికలు చేరితేనే కల సకారం.. :** జిల్లాలను పెంచుతూ కూటమి పాలకులు తీసుకున్న మొదటి నిర్ణయంలో అమరావతి, గూడూరు, మదనపల్లి, రంపచోడవరం,( పోలవరం) మార్కాపురం, పలాస ఉండగా ఆదోని జిల్లా డిమాండ్ తెరపైకి వచ్చింది. ఈ నేపద్యంలో మదనపల్లే, మార్కాపురం, రంపచోడవరం జిల్లాలకు మంత్రివర్గం ఆమోదానికి ఉంచారు. ఆరు జిల్లాలు పెంచుతాం అని మూడింటికే పరిమితం చేశారు. ఆదోని జిల్లా చెయ్యాలనే డిమాండ్‌పై జిల్లా టిడిపి అధ్యక్షులు ప్యాలకుర్తి చంద్రబాబును కలిసిన నేపద్యంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మలతో పాటు జిల్లా మంత్రి టిజితో నివేధికలు తెప్పించుకుపని జిల్లా పశ్చిమ ప్రాంతానికి ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందనే హామీని ఇచ్చినట్లు తెలుస్తుంది. అమాత్యులు నివేధికలతో ఆదోని జిల్లా అవుతుందా వూచి చూద్దాం..

## వందరోజులు..వంద మార్కులే..ప్రతి విద్యార్థి లక్ష్యం..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 6వ తేదీ నుండి జిల్లావ్యాప్తంగా ఇప్పటికే ప్రారంభించినట్లు డిఈఓ తెలిపారు. ఇందులో భాగంగా తల్లిదండ్రులు తమ పిల్లలను రానున్న వందరోజులు తప్పనిసరిగా పాఠశాలలకు పంపించే విధంగా ఉపాధ్యాయులు ఇప్పటికే వారిని చైతన్య పరిచారు. జిల్లా కలెక్టర్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్నాక్స్‌ను ఏర్పాటు చేశారు. మెల్లేట్ చాక్లెట్, మెల్లేట్ చిక్కిలు విద్యా శాఖ పది విద్యార్థులకు అందించనుంది. ఆదివారం, సెలవు దినాల్లో పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని సైతం అందిస్తున్నట్లు విద్యా శాఖ అధికారులు స్పష్టం చేశారు.

**టీచర్లు వందరోజులు హాజరు కావాల్సిందే.. :** పదో తరగతి బోధన చేసే ప్రతి టీచర్ వందరోజుల ప్రణాళికలో భాగంగా ఏ ఒక్కరు గైర్హాజరు కారాదని ఇప్పటికే డిఈఓ వారికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు విద్యార్థులను రెండు విభాగాలుగా విభజించి వారికి ప్రత్యేకంగా బోధించే విధంగా చర్యలను సైతం చేపట్టారు. ఉదయం రెమిడల్ క్లాస్‌తో పాటు మరో నాలుగు ప్రత్యేక క్లాసులను ఉపాధ్యాయుల ద్వారా బోధన చేయిస్తున్నారు. ఏరోజుకు ఆరోజు పరీక్ష నిర్వహించడంతో పాటు అదేరోజు విద్యార్థి యొక్క నైపుణ్యాన్ని మార్కుల ద్వారా పర్యవేక్షించి విద్యా శాఖ సైట్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుంది. ఇప్పటికే జిల్లా విద్యా శాఖ ఆద్వర్యంలో ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ఓరియెంటేషన్ తరగతులను సైతం నిర్వహించారు.

**ఉన్నతాధికారులు సైతం పాఠశాల పర్యవేక్షకులే :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందరోజులు వంద మార్కులలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు జిల్లా ఉన్నతాధికారులు సైతం పర్యవేక్షకులుగా ఉండనున్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి ఏ క్యాంప్‌లోని ఇందిరాగాంధీ స్మారక మున్సిపల్ హైస్కూల్‌కు ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సైతం నగరంలోని ప్రభుత్వ టౌన్ మోడల్ స్కూల్‌కు ప్రత్యేక అధికారిగా వ్యవహరించడంతో పాటు జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ బి క్యాంపులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రత్యేక అధికారిగా ఉన్నారు. వీరితో పాటు జిల్లా అధికారులు మరికొన్ని పాఠశాలలకు స్పెషల్ అధికారులుగా ఉండడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులుగా ఆప్రాంత సిఐలు, ఎస్‌ఐలు ప్రత్యేక అధికారులుగా వ్యవహరించనున్నారు.

**మెరుగైన ఉత్తీర్ణత సాధిస్తాం : డిఈఓ శామ్యూల్ పాల్ :** రానున్న పదో తరగతి పరీక్షల్లో గత ఏడాది కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలను సాధిస్తామని జిల్లా విద్యా శాఖ అధికారి డిఈఓ శామ్యూల్ పాల్ మేజర్‌న్యూస్ ప్రతినిధికి వివరించారు. వందరోజులు వంద మార్కులే లక్ష్యంగా జిల్లాలోని అన్ని పాఠశాలలకు విద్యార్థిని అభివృద్ధి చేసేందుకు షెడ్యూల్‌ను రూపొందించినట్లు తెలిపారు. అందరి సహకారంతో పది ఫలితాల్లో ముందంజ వేస్తామని తెలిపారు.

# పాములపాడు వద్దు ..హైవే ముద్దు..!!

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 340సి పాము లపాడు మండలం ప్రజలకు శాపంగా మారింది ఒకవైపు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు మంచి సౌకర్యం ఉన్న మండల కేంద్రానికి ఎక్స్‌ప్రెస్ బస్సులు దూరమైపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అధికారికంగాస్టాప్‌ఉన్నప్పటికీఎమ్మిగనూరు,ఆదోని, కర్నూలు, ఇతర డిపోలతో పాటు ఆత్మకూరు డిపోకు చెందిన హైదరాబాద్ బెంగళూరు సర్వీస్‌లు కూడా బైపాస్‌కి రావాలంటూ ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పాములపాడు మండలం కేంద్రానికి దాదాపు 18 గ్రామాలప్రజలు,ఉద్యోగులు, వ్యాపారులుఎక్కువగా ప్రయాణించే పాములపాడు మండలానికి ఎక్స్‌ప్రెస్ సర్వీసులు కీలకమైనప్పటికీ, ప్రస్తుతం ఆ ఆత్మకూరు డిపోకి చెందిన ఒకటి రెండు ఎక్సపెస్ తప్ప వేరే డిపోలకు చెందిన సర్వీసులు దూరమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉచిత ప్రయాణ పథకం అమల్లో ఉండడంతో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఫుల్ అవుతున్నాయన్న నెపంతో పాములపాడు లూప్ రోడ్డు లోకి తిరగకుండా డ్రైవర్లు,కన్డక్టర్లు తప్పించుకుంటున్నారని వాపోతున్నారు. పిల్లలతో గంటల తరబడి రోడ్డుపై మహిళలు వాపోతున్నారు. ఆర్డినరీ బస్సులు మాత్రమే రావడంతో రోజూ ఆఫీసులకు పాఠశాలలకు సమయానికి చేరలేకపోతున్నామని చెబుతున్నారు. లోపలికి మళ్లించేందుకు ఆర్టీసీ సిబ్బంది ఆసక్తి చూపడం లేదని ఆరోపిస్తున్నారు. పాములపాడు లాంటి పెద్ద మండల కేంద్రాన్ని నిర్లక్ష్యం చేయడం చాలా బాధాకరమని వారు అంటున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం - స్పందన లేక ప్రజల్లో అసంతృప్తి :** ఎక్స్‌ప్రెస్ బస్సులు వచ్చేవి కాకపోవడంపై పలుమార్లు కంప్లైంట్‌లు ఇచ్చినప్పటికీ అధికారులు స్పందించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాముల పాడు మండలంలో రోజూ వందలాది మంది ప్రయాణిస్తున్నా, సమస్యపై ఏ చర్య తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది.మండల కేంద్రానికి వచ్చే అన్ని ఎక్స్‌ప్రెస్ బస్సులకు తప్పనిసరి ప్రతిరోజు పాములపాడు లోపలికి వచ్చేలా అధికారుల చర్యలు చేపట్టాలని మరిన్ని ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ సర్వీసులు అందుబాటులో ఉండాలి పాములపాడు ప్రజలు కోరుతున్నారు.



(శ్రీనివాసులు ప్రయాణికుడు)

**స్టాప్ ఉన్న బైపాస్ లోనే దిగాలంటే అసభ్యకరంగా మాట్లాడారు ..(శ్రీనివాసులు ప్రయాణి కుడు) :** దోర్నాల నుండి రాత్రిసమయంలో కర్నూల్ డిపోకి చెందిన ఎక్స్ప్రెస్ సర్వీస్ పాములపాడు లో స్టాప్ ఉన్న బైపాస్ లోనే దిగాలంటే అసభ్యకరంగా మాట్లాడారు ఆడవారు ఉన్నారని కూడా చూడలేదు.



(ప్రణయ్)

**నేను రోజు కర్నూలు కి వెళుతుంటాను (ప్రణయ్) :** బస్సులో లోపలికి రాకపోవడంతో బైపాస్ దగ్గరికి బైక్ తీసుకు వెళ్లి అక్కడే పెట్టేసి అక్కడే నుండే బస్సులు ఎక్కుతున్నాను



( ధర్మయ్య)

**రాత్రి సమయాల్లో ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందికరంగా మారింది( ధర్మయ్య):** రాత్రి సమయాల్లో ఆర్డినరీ సర్వీసులు కూడా గ్రామంలోకి రావడం లేదు రాత్రి ప్రాంతంలో నా మిత్రుడ్ని ఆత్మకూరు వరకు వదిలేసి రావాల్సి వచ్చింది.

# పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**పాములపాడు,మేజర్ న్యూస్ :** పాములపాడుమండలపరిధిలోని మద్దూరు మజార గ్రామమైన కృష్ణానగర్ సోమవారం బాలయ్య (60)వ్యక్తి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది పాములపాడు ఎస్సై సురేష్ బాబు తెలిపిన వివరాల మేరకు కృష్ణానగర్ గ్రామానికి చెందిన బాలయ్య అనే వ్యక్తి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు రోజుకు మద్యం కి బానిస అవడంతో భార్య లక్ష్మీదేవి, కుమారుడు అరుణ్ లు మద్యం మానేయాలంటూ వారించారు దీంతో మనస్థాపానికి గురైన ఉదయం పురుగుల మందు డబ్బా పొలానికి తీసుకువెళ్లి సేవించి అక్కడే పడిపోయాడు గమనించిన కుటుంబ సభ్యులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# 13న షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈనెల 13వ తేదీన కర్నూలు ఔట్‌డోర్ స్టేడియం నందు జిల్లా స్థాయి షూటింగ్ బాల్ స్త్రీ, పురుషుల విభాగంలో ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం కార్యదర్శి ఈశ్వర్‌నాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 18నుండి 21వరకు కర్నూలులో జరగబోయే 44వ రాష్ట్ర స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో కర్నూలు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9989982655ను సంప్రదించాలన్నారు.

# జిల్లాస్థాయిలో సత్తా చాటిన ఏనుగుమర్రి విద్యార్థులు




**ప్యాపిలి మేజర్ న్యూస్:** జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలుఆదివారం నంద్యాల పట్టణంలోని కాంతి నగర్ లోని వెంకటేశ్వర విద్యామందిర్ లో జరిగాయి. ప్రభుత్వ పాఠశాలల నుండి 29 టీంలు ప్రైవేట్ 11టీంలు పరీక్షకు హాజరు కాగా ప్యాపలి మండలం ఏనుగుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాగనిత్య,హర్షవర్ధన్,గీతాలక్ష్మిలు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పరీక్ష అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథులుగా వచ్చిన నంద్యాల కార్డియాలజిస్ట్ క్రాంతి చైతన్య, జనవిజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ నాగరాజు గారి చేతులమీదుగా విజేతలకు మోమెంటో, సర్టిఫికెట్స్, బుక్స్ అందచేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం శెట్టి,జన విజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు రామ మూర్తి,జన విజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు అబ్దుల్ లతీఫ్, అమీర్ బాషా,ఏనుగుమర్రి పాఠశాల ఉపాధ్యాయులు సాలయ్య,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను నోడల్ అధికారి తనిఖీ..



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోవర్ధనగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మదార్ పురం గ్రామములో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని నోడల్ అధికారి డాక్టర్.రఘు అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు చిన్నారుల ఆరోగ్యమే ముఖ్యమనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందని, పోషణ లోపంతో వయస్సుకు,ఎత్తుకు తగ్గట్లుగా బరువులేని చిన్నారులను గుర్తించి చిన్నారుల తల్లితండ్రులతో సమావేశం ఏర్పాటుచేసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలియజేయాలన్నారు. పోషణ లోపం కారణంగా భవిష్యత్తులో పిల్లలకు ఎదురయ్యే దుష్పరిణామాలను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో వైద్యులు డాక్టర్. శ్రీధర్ రెడ్డి,పర్యేక్షకురాలు నాగలక్ష్మి, సామజిక ఆరోగ్య అధికారి ఆదిలక్ష్మి, సచివాలయ ఆరోగ్య కార్యకర్త అన్నపూర్న,డేటా ఎంట్రి ఆపరేటర్ అయేషా,అంగన్వాడి టిచర్ భారతి, ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# కుమారుని ఆత్మహత్య జీర్ణించుకోలేక ఆత్మహత్యాయత్నం

**-కాపాడిన మత్స్యకారులు**



**పాములపాడు మేజర్ న్యూస్ :** ఇస్కాల కంబాల పల్లె గ్రామాల మధ్యన ఉన్న సూపర్ ప్యాకేజ్ వంతెన పైనుంచి ఎస్ఆర్ఎంసి కాలువలోకి దూకిన ఏసమ్మ అనే వృద్ధురాలను మత్స్యకారులు కాపాడిన సంఘటన సోమవారం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల మేరకు జూపాడు బంగ్లా మండల కేంద్రానికి చెందిన ఏసన్న సూపర్ ప్యాకేజ్ వంతెన పై నుండి దూకుతుండగా అటుగా వెళుతున్న ఇస్కాల గ్రామానికి చెందిన నాగలక్ష్మి రెడ్డి కేకలు వేశారు కాలువలో చేపలు పడుతున్న సుబ్బయ్య అనే మత్స్యకారుడు పుట్టీలతో ఆమెను చేరుకొని నీటిలో మునిగిపోతున్నా ఆమెను కాపాడారు ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలనుకున్నావు అని ప్రశ్నించగా తాను గుత్తి శాల ప్రార్థనకు వెళ్లాలని తిరుగు వచ్చే సమయానికి కుమారుడు సునీల్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఆత్మకూరులో ఉన్న తన చెల్లెలి దగ్గరకు వెళ్లాలని కుందేరానని కుమారుడు చనిపోయిన విషయాన్ని తలుచుకుంటూ భరించలేక చనిపోవాలని నిర్ణయించుకొని కాలువ దగ్గరకు నడుచుకుంటూ వచ్చానని తెలిపింది స్థానికులు పోలీసులకు సమాచారం అందించక ఎస్ఐ సురేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని ఆ వృద్ధురాలిని పోలీసులు పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు అనంతరం బంధువులకు సమాచారం అందించగా వారు వచ్చి ఆమెను ఇంటికి తీసుకువెళ్లారు.

# కంది పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు రాస్తారోకో


**తుగ్గలి, మేజర్ న్యూస్:** రైతుల పండించిన కంది పంటకు ప్రభుత్వం రూ 10 వేలు మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ రైతులు సోమవారం తుగ్గలి లోనే బెంగళూరు మంత్రాలయం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు నబిరసులు, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ లు మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా కందులు పంట పండించిన రైతాంగానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం క్వింట ము కు రూ 10 వేలు చొప్పున కొనుగోలు చేసి రైతన్న ను ఆదుకోవాలని అన్నారు. మండలంలో అత్యధిక వర్షాలు కంది పంట మొగ్గ రాలిపోవడం ద్వారా రైతులకు పండిన కాస్తో కోస్తా కందులు మద్దతు ధర ఇవ్వాలని కోరారు. అలాగే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, ప్రతి పంటకు మద్ద ధర కల్పించి రైతన్న ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఉప్పరపల్లె సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, సిపిఐనాయకులు హనుమేషూ,సూరారెడ్డి,ఉమాపతి,కాశి,నరసింహులు , రైతులు పాల్గొన్నారు.



కంది పంటకు మద్దతు ధర ప్రకటించాలని రాస్తారోక చేస్తున్న రైతులు

# విద్య వైద్యం, ఆర్థిక అభివృద్ధి తో పాటు ఆధ్యాత్మికతను పంచిన మిషనరీలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** 177 సంవత్సరాల క్రితమే ముత్యాలపాడు ఎస్ పి జి ఎలిమెంటరీ పాఠశాలలను ఏర్పాటుచేసి విద్య వైద్యం అట్టడుగు వర్గాల ఆర్థిక అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికతను పంచిపెట్టిన గ్రామము ముత్యాలపాడు అని 177 సంవత్సరాల క్రితమే ఈ గ్రామంలో మిషనరీలచే సమానత్వం తోపాటు అన్ని వసతులు చేకూర్చిన మిషనరీలు వచ్చి ఏసుక్రీస్తు బోధనలు అందించారని నంద్యాల అధ్యక్ష కండపు బిషప్ రైట్ రెవరెండ్ ప్రసన్న రావు అన్నారు. సోమవారం పరిశుద్ధ జనోత్సవ ఆలయపు 133వ ప్రతిష్ట వార్షికోత్సవం సందర్భంగా బిషప్ సంతోష్ ప్రసన్న రావు, ఆయన సతీమణి నంద్యాల దయాసిస్ ఉమెన్ ఫెలోషిప్ అధ్యక్షురాలు బ్యులా సంతోష్, దయాసిస్ పాలకవర్గం రెవరెండ్ రాజేందర్ బాబు వైస్ ప్రెసిడెంట్, జి ప్రభు దాస్ నంద్యాల దయాసిస్ సెక్రటరీ,



రెవరెండ్ నందం ఐజక్ ట్రెజరర్, రెవరెండ్ బండి సామ్యూల్ ఎస్ఇజి ప్రతాప్, ఆళ్లగడ్డ డీనరీ చైర్మన్ ఐజాక్ ప్రసన్న రావు లకు క్రైస్తవ కోలాట భజనలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం క్యాండిలైట్ సర్వీస్ ఆరాధన చేశారు. పరిశుద్ధ జన్మోత్సవ వార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవులనుదేశించి బిషప్ కామనూరు సంతోష్ ప్రసన్నరావు ఏసుక్రీస్తు జన్మదిన సందేశాన్ని అందించారు. ముత్యాలపాడు గ్రామంకు 1877 రెవరెండ్ రిచర్డ్ డిండి షప్పర్డ్ తాను 22వ వయసులో భారతదేశంలోని అప్పటి మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రము, ఉమ్మడి కర్నూలు ముత్యాలపాడు కు క్రైస్తవ మిషనరీ గా వచ్చి, విద్య వైద్యం తో పాటు అనాగరికంగా ఉన్న ఈ గ్రామాన్ని ఆధ్యాత్మికంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చేసి ఎందరినో విద్యావంతులు చేయడమే కాకుండా క్రైస్తవ మత బోధకులుగాను, క్రైస్తవ పీఠాధిపతులను ఈ గ్రామం నుండి రావడం ధన్యకరమన్నారు. కావున క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులందరూ ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకొని ప్రేమ సంతోష సమాధానాలతో ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెంది మార్గదర్శక జీవించాలని సందేశం ఇచ్చారు. అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి, సంఘ పెద్దలు, సంఘము, పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సంతేకుడ్లూరు గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిక్కప్ప, మండల నాయకులు పరమేష్, కోసిగి ఈరన్నలు పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ,గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో డబ్బాతో తూకాలు వేస్తున్నారని, దాని వలన ఒక కుటుంబానికి మూడు కేజీల దాక తక్కువ వస్తున్నాయన్నారు. గతంలో రెవిన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకొనే నాథుడే లేరని, ఇప్పటికైనా సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి డీలర్ షాపులపై చర్యలు తీసుకోవాలని, దళిత కాలనీకి ప్రభుత్వం నుండి పాఠశాలకు స్థలాన్ని కేటాయించి భవనాన్ని నిర్మించాలని కోరారు. అనంతరం మండల పరిధిలోనిసంతేకుడ్లూరులో నెలకొన్న సమస్యలపై ప్రజలతో సంతకాల సేకరణ చేసి పబ్లిక్ గ్రీవెన్స్‌లో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు నాగరాజు, తది తరులు పాల్గొన్నారు.

**మిరుప రైతులను ఆదుకోవాలంటూ సబ్ కలెక్టర్‌కు వినతి :** తుంగభద్ర దిగువ కాల్వకు ఫిబ్రవరి ఆఖరివరకు సాగునీరు ఇచ్చి మిరుప రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ, ఈ ఏడాది అధిక వర్షాల వలన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అయితే మిరప పంటను ఎల్లెల్సి పరిధిలో రైతులు సాగు చేస్తున్నారు. ఇప్పటికైనా మిరప రైతులను దృష్టిలో పెట్టుకొని ఫిబ్రవరి ఆఖరి వరకు సాగునీరు ఇవ్వాలని, రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం వారు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, తిక్కన్న, రైతు సంఘం జిల్లా నాయకులు బాష, ఈరన్నలు పాల్గొన్నారు.


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

# సబ్సిడీ విత్తనాలు పంపిణీ

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో వేరుశనగ, మినుముల సబ్సిడి విత్తనాలను వ్యవసాయ అధికారి వరప్రసాద్ చేతులు మీదుగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించి 100శాతం సబ్సిడీ కలిగిన మినుము విత్తనాలు, 40శాతంతో సబ్సిడితో వేరుశనగ విత్తనాలను రైతులకు అందజేశామన్నారు. కె-6 వేరుశనగ ఒక క్వింటం ధర 9200/-రూ.లు ఉండగా 3650/-రూ.లు సబ్సిడీ మినహాయించి ఒక క్వింటం 5520/-రూ.లు రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ విత్తనాలను డిసెంబర్ రెండవ వారంలో విత్తుకున్నట్లయితే మంచి దిగుబడి వస్తుందన్నారు. అలాగే విబిఎన్-8 రకముల మినుములు 100శాతం సబ్సిడీపై 100ప్యాకెట్లు మండలానికి కేటాయించారన్నారు. ఈ మినుములను వరిమళ్ళలో విత్తుకోవడం వల్ల 80నుంచి 85రోజుల పంట దిగుబడివచ్చి ఎకరాకు 8నుంచి 10క్వింటాల వరకు దిగుబడి వస్తుందన్నారు. వీటికి 45కేజీల ఒక బస్తా 266.5/-రూ.లు ధర పలుకుతుంది. అలాగే రైతుభరోసా కేంద్రాల ద్వారా యూరియాను అందజేశామన్నారు. విత్తనాలు, ఎరువులు కావలసిన వారు రైతుసేవాకేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.



విత్తనాలను పంపిణీచేస్తున్న వ్యవసాయ అధికారి

సూర్య
మంగళవారం | 09 డిసెంబరు 2025

# కరాటే పోటీలలో వేదాన్షి విద్యాసంస్థ విద్యార్థులు పతకాల పంట

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల ఏడవ తేదీన జరిగిన దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కరాటే పోటీలలో వేదాన్షి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు దాదాపు 70 మంది విద్యార్థులు పాల్గొని 60 మంది విద్యార్థులు పతకాలు సాధించారు. అందులో 20 గోల్డ్ మెడల్స్, 22 సిల్వర్ మెడల్స్, 18 బ్రాంజ్ మెడల్స్, ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారు. విజయకేతనంతో వచ్చిన విద్యార్థులను ఎంఈఓ ఎం.శ్రీనివాసులు స్కూల్ వద్దకు వెళ్లిన కరాటే విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి అమ్మాయిలకు కరాటే చాలా అవసర మనీ, కరాటేను స్పోర్ట్స్ ఆక్టివిటీస్‌లో చేర్చడం ద్వారా ఉద్యోగఅవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అలాగే ఎంఈఓ వనజ విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల ప్రతిభ చూపించి పతకాలు సాధించడం



చాలా గర్వంగా ఉందని వేదాన్షి స్కూల్ కరస్పాండెంట్ పరమేష్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో వెళ్లి పతకాలు సాధించాలని హెడ్ మాస్టర్ సుస్మిత విద్యార్థినీని అభినందించారు. కోచ్ ఫయాజ్ పాల్గొన్నారు.

# బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సమస్యలు తెలిపిన బాధితులకు విచారణ చేసి చట్టపరంగా న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం నగరంలోని టుటౌన్ పోలీస్ స్టేషన్ పక్కనున్న ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో



జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 119ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు శ్రీనివాస్ నాయక్, ఇబ్రహీం, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

# 12ఏళ్ల పాపకు అడ్రినల్ గ్రంధిలో క్యాన్సర్

**:- లాప్రోస్కోపిక్ పద్దతిలో కణితిని తొలగించిన కిమ్స్ వైద్యులు**






వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు సాయి ప్రసూన, కణితిని తొలగించిన దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నంద్యాల ప్రాంతానికి చెందిన 12ళ్ల బాలికకు అత్యంత అరుదైన సమస్య వచ్చింది. సాధారణంగా 30-50ఏళ్ల మద్యన మాత్రమే వచ్చే అడ్రినల్ గ్రంధి కణితి ఆమెకు చిన్న వయసులోనే వచ్చింది. ఆమెకు చికిత్స చేసి నయం చేసిన కిమ్స్ కడల్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ పీడియాట్రిక్, నియోనాటల్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డా. సాయి ప్రసూన వివరాలు తెలిపారు. బాలికకు అడ్రినల్ గ్రంధిలో వారు ఉన్నట్లు తెలియడంతో మెరుగైన చికిత్స కోసం కిమ్స్ కడల్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారన్నారు. దీంతో ఆ బాలికకు ఏర్పడిన కణితిని తొలగించాలని నిర్ణయించామని అయితే అప్పటికే పాపకు బిపి ఎక్కువగా ఉండడంతో ముందుగా దానిని తగ్గించేందుకు అవసరమైన చికిత్సలు చేశామన్నారు. బిపి పూర్తిగా అదుపులోకి వచ్చాక లాప్రోస్కోపిక్ పద్దతిలో కణితిని పూర్తిగా తొలగించామన్నారు. సాధారణంగా ఇలాంటి కణితులు చాలా అరుదుగానే బయటపడతాయని అయితే ఈపాప విషయంలో త్వరగా బయటపడడంతో వెంటనే చికిత్స చేసి దానిని పూర్తిగా తీయగలిగామన్నారు. ఇది క్యాన్సర్ కణితే అయినా ఇప్పటివరకు ఆమెకు ఇతర అవయవాల్లోకి ఎక్కడా వెళ్లలేదన్నారు. అయితే పెద్ద అయ్యాక వేరే రకం క్యాన్సర్లు వచ్చేందుకు అవకాశం ఉటుందని కావున ఎప్పటికప్పుడు వైద్యులకు చూపించుకోవాలని డా. సాయి ప్రసూన తెలిపారు.

# అట్టహాసంగా కుర్ని కార్పొరేషన్ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కామర్తి మిన్నప్ప

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కుర్ని కరికాల కార్పొరేషన్ చైర్మన్‌గా కామర్తి మిన్నప్ప సోమవారం విజయవాడలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మిన్నప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి ఆశీస్సులతో కుర్ని కార్పొరేషన్ చైర్మన్ గా భాద్యతలు అప్పగించడం వారికి రుణపడి ఉంటానని తెలిపారు. రాష్ట్ర చేనేత ప్రజల సంక్షేమం ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. చేనేతల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అనంతరం చైర్మన్ మున్నప్పకు ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, టీడీపీ నాయకులు దామా నరసింహ, బుగిడె నాగరాజు, మాచాని శివశంకర్, కటారి రాజేంద్ర, కామర్తి మహేష్, దేవేంద్ర, గుల్లా సలాం, ఈరన్న, రాజు తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

# నంద్యాల ఐఎంఏ ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**నంద్యాలటౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, నంద్యాల క్రిస్టియన్ వైద్యుల నిర్వహణలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ కె.ఈ.పి. వీ. రాజశేఖర్, సభ్యులు డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిషోర్ నిర్వహణలో జరిగిన ఈ ఉత్సవాలకు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ రూఫస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మోనాలిసా వాద్య సంగీత బృందం సహకారంతో ఆలపించిన క్రిస్మస్ కరోల్స్ పాటలు ఆహుతులను అలరించాయి. కర్నూలుకు చెందిన ప్రముఖ యూరాలజీ వైద్యులు డాక్టర్ ఆండ్రూస్ జేసుదాస్ ప్రధాన వక్తగా పాల్గొని క్రిస్మస్ పర్వదిన సందేశాన్ని అందించారు. ఆండ్రూస్ జేసుదాస్ మాట్లాడుతూ మానవ లోకాన్ని రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చారని, మానవాళిని కాపాడడం కోసం సిలువ వేయబడి రక్తం చిందించారని, ప్రతి ఒక్కరూ ఒకరికొకరు సహాయపడే గుణం అలవర్చుకోవాలని అన్నారు. ఎన్.ఎం.డి.ఫిరోజ్, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ రాజశేఖర్ కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అన్ని మతాలను పరస్పరం గౌరవించడం అవసరమన్నారు. తమ తండ్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాలలో మతసామరస్యం నెలకొల్పడంలో కీలకంగా వ్యవహరించారని గుర్తుచేశారు. క్రీస్తు ప్రేమ తత్వాన్ని, క్షమాగుణాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం ఆనందదాయకం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. సంక్రాంతి




క్రిస్మస్ ముందస్తు వేడుకలలో ఎన్ఎండి ఫిరోజ్ ,ఐఎంఏ నంద్యాల వైద్యులు

వేడుకలు, రంజాన్ ఇఫ్తార్, క్రిస్మస్ ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహించుకోవడం మతాల మధ్య ఐకమత్యానికి దోహదం చేస్తుందని అన్నారు. మీ శత్రువులను కూడా ప్రేమించండి, నిన్ను ద్వేషించు వారి కొరకు ప్రార్థించండి అన్న అత్యున్నత విలువలు జీసస్ ప్రబోధించారని అన్నారు. డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాజశేఖర్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ వసుధ, డాక్టర్ మాధవి ప్రసంగించారు. వేడుకలలో ముగింపుగా అతిథులు, ఆహుతులు కొవ్వొత్తులు వెలిగించి, క్రిస్మస్ గీతాల నేపథ్యంలో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల తరఫున ఎన్ఎండి ఫిరోజ్, ప్రధాన వక్త డాక్టర్ ఆండ్రూస్ జేసుదాస్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాణి ప్రమీల లను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల క్రిస్టియన్ వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాణి ప్రమీల, డాక్టర్ రూఫస్, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఎస్తేర్ వందన, డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మోనాలిసా, నంద్యాల ఐఎంఏ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరణ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు ఇంచార్జి తహసీల్దార్‌గా కె.శ్రీనివాసులు సోమవారం భాద్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ శేషఫణికు కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజలు తమ సమస్యలు ఏమైన ఉంటే నేరుగా అర్జీని తన దృష్టికి తీసుకురావాలి, రెవిన్యూ పరిధిలో ఉండే సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు. ముందుగా రెవెన్యూ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, సిఎస్డీటీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ శ్రీనివాసులు

# ఆదోని జిల్లా ఉద్యమాలపై సీఎం దృష్టికి..

**- ఎమ్మెల్సీ బి.టి.నాయుడు**



సీఎంకు నివేదిస్తున్న ఎమ్మెల్సి బి.టి

**ఆదోని, మేజర్ న్యూస్:** గత కొద్ది రోజులుగా ఆదోనిని కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని స్థానికంగా జరుగుతున్న ఉధ్యమాలు, దీక్షలు, వివిధ సంఘాలు చేపట్టిన పోరాటాల వివరాలను ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్సి బి.టి. నాయుడు పేర్కొన్నారు. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదోనికి జిల్లా అయ్యే పూర్తి అర్హతలు ఉన్నాయని, ప్రజల అభ్యర్థనలను బౌగోళిక పరిపాలన అవసరాలను పరిగణలోకి తీసుకొని ఆదోనిని కొత్త జిల్లాగా ప్రకటించాలని ఎమ్మెల్సి సీఎంను అభ్యర్థించారు.

# టంగుటూరి శీనయ్య సేవలు మరువలేనివి

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** టంగుటూరి శీనయ్య సేవలు మరువలేనివని బనగానపల్లె పట్టణ ఆర్యవైశ్యులు అన్నారు. బనగానపల్లె పట్టణంలోని కొండాపేట అమ్మవారిశాల నందు దీపావళి పండుగను పురస్కరించుకొని టపాసులు పేలుస్తూ అక్కడ పని చేస్తున్నటువంటి దూదేకుల మహమ్మద్ అనే అతనికి ప్రమాదవశాత్తు టపాసులు పేలి ఒళ్లంతా గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న ఆర్యవైశ్యులు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. శీనయ్య బృందం 15వేల రూపాయల నిత్యావసర సరుకులు మరియు వసుధా ఫౌండేషన్ ద్వార మరో 15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ టంగుటూరి సేవలను కొనియాడారు. బాధితుడు మహమ్మద్ మాట్లాడుతూ తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రుణపడి ఉంటానని తెలియజేశారు.




# ప్రగతికి సహకారం అభినందనీయం

**:- కమీషనర్ విశ్వనాథ్**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగర ప్రగతికి ప్రధాన ఆదాయ వనరు అయిన ఆస్తి పన్నులను చెల్లిస్తున్న వాణిజ్య సముదాయాల యజమానుల సహకారం అభినందనీయమని కమీషనర్ పి విశ్వనాథ్ అన్నారు. సోమవారం మూడు వాణిజ్య దుకాణాల నుండి వచ్చిన రూ. 10,64,111లు విలువైన చెక్కులను రెవెన్యూ విభాగ సిబ్బంది కమీషనర్‌కు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, ప్రతి పౌరుడు సమయానికి పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఆర్ఐలు రాజు, భార్గవ్, సుహైద్ తదితరులు పాల్గొన్నారు.



కమీషనర్ విశ్వనాథ్‌కు వినతిపత్రం అందచేస్తున్న అధికారులు




# పౌరసత్వం

**పౌరసత్వం :**

❍ పౌరసత్వం అనే పదం ఆంగ్లభాషలోని Citizenship అనే పదానికి అనువాదం .

❍ 'Citizenship" అనే పదం లాటిన్ భాషలోని "సివిస్" మరియు "సివిటాస్" అనే పదాల నుండి ఆవిర్భవించింది. సివిస్ అనగా పౌరులు, సివిటాస్ అనగా నగరం అని అర్థం

❍ భారత రాజ్యాంగంలోని రెండవ భాగంలో 5 నుండి 11 వరకు గల ప్రకరణలు దీనిని గురించి వివరిస్తాయి. మన భారత దేశములో ఏకపౌరసత్వ విధానం అమలులో ఉంది. ఈ విధానాన్ని మనం బ్రిటన్ నుండి గ్రహించాము.

❍ పౌరసత్వం అనే అంశం కేంద్ర జాబితాలో ఉంది.

❍ వాస్తవానికి, పౌరసత్వ చట్టం (1955) కూడా కామన్వెల్త్ పౌరసత్వాన్ని అందించింది. కానీ, ఈ నిబంధనను పౌరసత్వ (సవరణ) చట్టం, 2003 రద్దు చేసింది.

❍1955 నాటి పౌరసత్వ చట్టం పౌరసత్వం పొందటానికి ఐదు మార్గాలను నిర్దేశిస్తుంది, అవి జననం, సంతతి, నమోదు, సహజత్వం మరియు భూభాగాన్ని చేర్చడం.

**పౌరసత్వాన్ని పొందే పద్ధతులు :**

**1. పుట్టుకతో పౌరసత్వం :**

❍ జనవరి 26,1950న లేదా తరువాత, కానీ జూలై 1,1987 కి ముందు భారతదేశంలో జన్మించిన వ్యక్తి తన తల్లిదండ్రుల జాతీయతతో సంబంధం లేకుండా పుట్టుకతో భారత పౌరుడిగా ఉంటాడు.

❍ జూలై 1,1987 న లేదా తరువాత భారతదేశంలో జన్మించిన వ్యక్తి తన తల్లిదండ్రులలో ఒకరు పుట్టిన సమయంలో భారత పౌరులైతే మాత్రమే భారత పౌరుడిగా పరిగణించబడతారు.

❍ ఇంకా, డిసెంబర్ 3,2004 న లేదా తరువాత భారతదేశంలో జన్మించిన వారి తల్లిదండ్రులు ఇద్దరూ భారత పౌరులు లేదా వారి తల్లిదండ్రులలో ఒకరు భారత పౌరుడు మరియు మరొకరు వారి పుట్టిన సమయంలో అక్రమ వలసదారు కాకపోతే మాత్రమే భారత పౌరులుగా పరిగణించబడతారు.

**2. వారసత్వంతో పౌరసత్వం :**

❍ జనవరి 26,1950 న లేదా తరువాత భారతదేశం వెలుపల జన్మించిన వ్యక్తి, కానీ డిసెంబర్ 10,1992 కి ముందు, అతని తండ్రి పుట్టిన సమయంలో భారత పౌరుడు అయితే, సంతతికి చెందిన భారత పౌరుడు.

❍ 1992 డిసెంబర్ 10న లేదా ఆ తరువాత భారత దేశం వెలుపల జన్మించిన వ్యక్తి, అతని తల్లిదండ్రులలో ఎవరైనా అతను పుట్టిన సమయంలో భారత పౌరులైతే, భారత పౌరుడిగా పరిగణించబడతారు.

**3. నమోదు ద్వారా పౌరసత్వం :**

❍ కేంద్ర ప్రభుత్వం, ఒక దరఖాస్తుపై, ఈ క్రింది వర్గాలలో దేనికైనా చెందిన వ్యక్తిని (అక్రమ వలస దారుడు కాని వ్యక్తి) భారత పౌరుడిగా నమోదు చేసుకోవచ్చు,

❍అవి: (1) రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయడానికి ముందు 7 సంవత్సరాలు భారతదేశంలో సాధారణంగా నివసించే భారతీయ సంతతికి చెందిన వ్యక్తి (2) అవిభక్త భారతదేశం వెలుపల ఏ దేశంలోనైనా లేదా ప్రదేశంలో సాధారణంగా నివసించే భారతీయ సంతతికి చెందిన వ్యక్తి(3) భారత పౌరుడిని వివాహం చేసుకుని, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయడానికి ముందు ఏడు సంవత్సరాలు భారతదేశంలో సాధారణంగా నివసించిన వ్యక్తి (4) భారత పౌరులుగా ఉన్న వ్యక్తుల మైనర్ పిల్లలు (5) పూర్తి వయస్సు మరియు సామర్థ్యం ఉన్న వ్యక్తి, అతని తల్లిదండ్రులు భారత పౌరులుగా నమోదు చేయబడ్డారు(6) పూర్తి వయస్సు మరియు సామర్థ్యం ఉన్న వ్యక్తి, లేదా అతని తల్లిదండ్రులలో ఒకరు, ఇంతకు ముందు స్వతంత్ర భారత పౌరుడు, మరియు సాధారణంగా భారతదేశంలో నివసించే వ్యక్తి, రిజిస్ట్రేషన్ కోసం వెంటనే పన్నెండు నెలల సామర్థ్యం గల వ్యక్తి .




**4. సహజీకృత పౌరసత్వం :**

❍ భారత ప్రభుత్వం రూపొందించిన చట్టాలకు లోబడి నిర్ణీత అర్హతలు కలిగి దరఖాస్తు చేసుకున్న విదేశీయులకు భారత పౌరసత్వం కల్పించబడుతుంది .అయితే ఈ క్రింది అర్హతలు కలిగి ఉండాలి .

(1)దరఖాస్తు సమర్పించే తేదీకి ముందు 12నెలల నుండి భారత దేశములో నివసించి ఉండాలి, లేదా భారత ప్రభుత్వ సేవలలో ఉండాలి, ఈ రెండు కలిపి కూడా ఉండవచ్చు .

(2) పైన పేర్కొన్న 12 నెలల ముందు కాలంలో గడిచిన 14 సంవత్సరాలలో కనీసం 11 సంవత్సరాల పాటు భారత దేశములో నివసించి ఉండాలి లేదా భారత ప్రభుత్వ సేవలలో ఉండాలి.

(3) రాజ్యాంగం లోని 8 వ షెడ్యుల్ లోని ఏదైనా ఒక భాషలో ప్రావీణ్యం కలిగి ఉండాలి .

(4) మంచి ప్రవర్తన కలిగి ఉండాలి

**5. భారత దేశం చేసుకున్న భూభాగాల ద్వారా పౌరసత్వం**

❍1950 జనవరి 26 తర్వాత ఏదైనా కొత్త భూభాగం భారత దేశములో విలినమైనపుడు ఆ భూభాగంలోని ప్రజలకు భారత పౌరసత్వం లభిస్తుంది . ఉదాహరణ పాండిచ్చేరి, గోవా భారత్ లో చేరడం.

**పౌరసత్వం కోల్పోవడం**

❍ పౌరసత్వ చట్టం (1955) చట్టం కింద లేదా రాజ్యాంగం ప్రకారం అంతకుముందు పొందిన పౌరసత్వాన్ని కోల్పోవడానికి మూడు మార్గాలను నిర్దేశిస్తుంది, అవి త్యాగం, రద్దు మరియు లేమి.

**1. త్యాగం ద్వారా**

❍ పూర్తి వయస్సు, సామర్థ్యం కలిగిన భారత పౌరుడు ఎవరైనా తన భారత పౌరసత్వాన్ని త్యజిస్తున్నట్లు ప్రకటించవచ్చు. ఆ ప్రకటనను నమోదు చేసిన తర్వాత, ఆ వ్యక్తి భారత పౌరుడిగా ఉండటం ఆగిపోతుంది. అయితే, భారతదేశం నిమగ్నమైన యుద్ధ సమయంలో అటువంటి ప్రకటన చేస్తే, దాని నమోదును కేంద్ర ప్రభుత్వం నిలిపివేస్తుంది.

❍ ఒక వ్యక్తి తన భారతీయ పౌరసత్వాన్ని త్యజించినప్పుడు, ఆ వ్యక్తి యొక్క మైనర్ బిడ్డ కూడా భారత పౌరసత్వాన్ని కోల్పోతాడు. అయితే, అటువంటి పిల్లవాడు పద్దెనిమిది సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు, భారత పౌరసత్వాన్ని తిరిగి పొందవచ్చు.

**2. ముగింపు లేదా తొలగించుట ద్వారా..**

❍ ఒక భారతీయ పౌరుడు స్వచ్ఛందంగా (ఉద్దేశపూర్వకంగా, తెలిసి, ఒత్తిడి, అనవసరమైన ప్రభావం లేదా బలవంతం లేకుండా) మరొక దేశం యొక్క పౌరసత్వాన్ని పొందినప్పుడు, అతని భారతీయ పౌరసత్వం స్వయంచాలకంగా రద్దు చేయబడుతుంది. అయితే, భారతదేశం నిమగ్నమైన యుద్ధ సమయంలో ఈ నిబంధన వర్తించదు.

**3.బలవంతంగా రద్దు చేయడం :**

❍ కేంద్ర ప్రభుత్వం భారత పౌరసత్వాన్ని తప్పనిసరిగా రద్దు చేస్తుంది, ఒకవేళ (1) పౌరుడు మోసం ద్వారా పౌరసత్వం పొందటం (2) పౌరుడు భారత రాజ్యాంగానికి విధేయత చూపకపోవటం, (3) పౌరుడు యుద్ధ సమయంలో శత్రువుతో చట్టవిరుద్ధంగా వ్యాపారంయటం, లేదా కమ్యూనికేట్ చేయటం (4) పౌరుడు, నమోదు లేదా పౌరసత్వం పొందిన ఐదు సంవత్సరాలలోపు, ఏ దేశంలోనైనా రెండు సంవత్సరాలు ఖైదు చేయబడటం మరియు (5) పౌరుడు సాధారణంగా ఏడు సంవత్సరాలు నిరంతరం భారతదేశం వెలుపల నివసించటం.

**ఏక పౌరత్వం లక్షణం - భారత దేశం :**

❍ భారత రాజ్యాంగం సమాఖ్య అయినప్పటికీ, ద్వంద్వ రాజకీయ వ్యవస్థను (కేంద్రం మరియు రాష్ట్రాలు) కలిగినప్పటికీ, ఇది ఒకే పౌరసత్వాన్ని, అంటే భారత పౌరసత్వాన్ని మాత్రమే అందిస్తుంది.

❍ భారతదేశంలోని పౌరులు యూనియన్‌కు మాత్రమే విధేయత చూపాలి. ప్రత్యేక రాష్ట్ర పౌరసత్వం లేదు. మరోవైపు, యూఎస్ఏ, స్విట్జర్లాండ్ వంటి ఇతర సమాఖ్య రాష్ట్రాలు ద్వంద్వ పౌరసత్వ వ్యవస్థను స్వీకరించాయి.

❍ యూఎస్ఏలో, ప్రతి వ్యక్తి యూఎస్ఏ పౌరుడే కాదు, అతను ఏ రాష్ట్రానికి చెందినవాడో ఆ రాష్ట్రానికి చెందిన పౌరుడు కూడా. అందువల్ల, అతను రెండింటికీ విధేయత చూపుతాడు మరియు ద్వంద్వ హక్కులను పొందుతాడు-ఒకటి జాతీయ ప్రభుత్వం మరియు మరొకటి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రదానం చేయబడుతుంది.

**పౌరసత్వం గురించి వివరించే నిబంధనలు :**

❍ **ఆర్టికల్ 5:** రాజ్యాంగం ప్రారంభ సమయానికి భారత పౌరుడు ఎవరు, 26 జనవరి 1950 నాటికి భారత దేశంలో నివాసం (డొమిసైల్) కలిగి ఉండి,

1. భారతదేశంలో పుట్టినవారు లేదా
2. తల్లిదండ్రులలో ఒకరు భారతదేశంలో పుట్టినవారు లేదా 3. 26 జనవరి 1950కి ముందు కనీసం 5 సంవత్సరాలు భారతదేశంలో నివసించినవారు - పౌరులుగా పరిగణించబడతారు.

❍ **ఆర్టికల్ 6:** పాకిస్తాన్ నుండి భారతదేశానికి వలస వచ్చినవారి పౌరసత్వం.

⌘ 19 జూలై 1948కి ముందు వచ్చినవారు - పుట్టుక ఆధారంగా - నిరంతర నివాసం ఉండే పౌరులు.

⌘ 19 జూలై 1948 తర్వాత వచ్చినవారు - ప్రభుత్వ అధికారుల వద్ద నమోదు చేయించాలి.

⌘ ఉదాహరణ : డా. మన్మోహన్ సింగ్ ,L.K. అద్వానీ

**ఆర్టికల్ 7:** పాకిస్తాన్‌కు వలస వెళ్లినవారు భారత పౌరులు కారు.

❍ 1947 మార్చి 1 తర్వాత భారత దేశము నుండి పాకిస్తాన్ కి వలస వెళ్ళిన వారు భారతీయులుగా పరిగణించబడరు, కాని తిరిగి రిజిస్ట్రేషన్ ద్వారా భారత భూభాగం లోకి ప్రవేశిస్తే వారికి పౌరసత్వం లభిస్తుంది. కానీ తిరిగి శాశ్వత నివాసం కోసం అనుమతి తీసుకొని వచ్చి, నమోదు చేసుకుంటే - పౌరసత్వం తిరిగి పొందవచ్చు.

**ఆర్టికల్ 8:** విదేశాల్లో నివసిస్తున్న భారతీయ మూలం కలిగిన వారు, తల్లిదండ్రులు లేదా ముత్తాతలు భారత దేశంలో పుట్టి ఉంటే, భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకొని పౌరులవుతారు.

**ఆర్టికల్ 9:** స్వచ్ఛందంగా విదేశీ పౌరసత్వం పొందిన వారు - భారత పౌరులు కారు.

**ఆర్టికల్ 10:** ఈ ఆర్టికల్స్ ప్రకారం పౌరులు పార్లమెంట్ చట్టం ప్రకారం పౌరసత్వాన్ని కొనసాగిస్తారు.

**ఆర్టికల్ 11:** పౌరసత్వం పొందడం లేదా కోల్పోవడం గురించి చట్టం చేయడానికి పార్లమెంట్‌కు అధికారం ఉంటుంది. ఇదే ఆధారంగా 1955 పౌరసత్వ చట్టం ఏర్పడింది.

సత్య ఇర్లదిండ్ల
SATYA SIR APP
9177323403



**రచనలకు ఆహ్వానం**

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

సూర్య
మంగళవారం 09 డిసెంబరు 2025

UGC NET
APPSC/ TSPSC DL,JL
Exams Special

# తెలుగు మాండలిక విజ్ఞానం

## సాధన ప్రశ్నలు

(గత వారం తరువాయి...)

**36. వచ్చిండు, తెచ్చిండు, ఇచ్చిండు వంటి పదాలు కనబడే మాండలికం ఏది?**

1) పూర్వమండలం 2) మధ్య మండలం
3) ఉత్తర మండలం 4) దక్షిణ మండలం

**37. 'పకాలి' (గంజి అన్నం) అనే పదం ఈ మాండలిక పదం**

1)పూర్వమండలం 2) మధ్య మండలం
3) ఉత్తర మండలం 4) దక్షిణ మండలం

**38. ఒకే భాషలో గల ప్రజల వ్యవహారాల్లో వ్యత్యాసాలను ఇలా అంటారు?**

1) మాండలికం 2) అర్థ విపరిణామం
3) ధ్వని విపరిణామం 4) లోక వ్యవహారం

**39. ఎక్కువమంది ప్రజలకు సమ్మతంగా ఉండి ప్రత్యేకమైన భాషోచ్చారణకు గల పేరు**

1) ప్రామాణిక భాష
2) మాండలిక భాష
3) న్యూన ప్రామాణిక భాష
4) వర్గ మాండలిక భాష

**40. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి.**

1) మధ్యాంధ్ర మండలాన్ని మిశ్రవ్యవహార మండలమని అంటారు.
2) ప్రతీమాట వాడుకలోనూ మిగిలిన మూడు మండలాల్లో ఏదో ఒకదానితో కలవడం మధ్యాంధ్ర మాండలికం విలక్షణత.
3) డైలెక్ట్ అనే ఆంగ్ల పదానికి సమానార్థక తెలుగుపదం మాండలికం.
4) పైవన్నీ సరైనవే

**41. క్రిందివాటిలో సత్యప్రవచనాన్ని గుర్తించండి**

1) మాండలిక కోశ నిర్మాత మరుపూరి కోదండరామిరెడ్డి.
2) మరుపూరి కోదండరామిరెడ్డి మాండలిక పరిశోధక జ్ఞాని.
3) జనం ప్రధానంగా వృత్తిపై ఆధారపడతారు కనుక వృత్తిమాండలికాలు ప్రసిద్ధి చెందాయి.
4) పైవన్నీ సరైనవే

**42. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి**

1) విద్యాభివృద్ధి మాండలిక భేదాలను తగ్గిస్తుంది
2) విద్యాద్వారా ప్రామాణిక భాషావ్యాప్తి పెరుగుతుంది కనుక
3) 1, 2 రెండూ సరైనవే
4) 1, 2 రెండూ సరైనవి కావు

**43. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి**

1) వృత్తి పదకోశాలు తెలుగుకు మాత్రమే పరిమితం
2) ఇవి తెలుగులో మాత్రమే ఉన్నాయి కాబట్టి
3) 'గునాదరం' అనునది రాయలసీమ మాండలిక పదం
4) తెలుగు మాండలిక పరిశోధనలో ఆద్యుడు తూమాటి దొణప్ప


**44. క్రిందివాటిలో అసత్యప్రవచనంను గుర్తించండి**

1) ప్రతీ భాషలోనూ కుల మాండలికాలు ఉండడం మాండలికాల లక్షణం
2) రాయలసీమ, కోస్తా మాండలికాల్లో పరస్పరం ఆదాన ప్రదానాలు కనిపిస్తాయి
3) ఎందుకంటే ఈ రెండు ప్రాంతాల మధ్య భౌగోళిక సంబంధం ఉంది కనుక
4) ఒక భాషలోని పదజాలం ఆ భాష మాట్లాడే వాళ్ళ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది

**45. భద్రిరాజు కృష్ణమూర్తి గారి సంపాదకత్వంలో వచ్చిన మాండలిక వృత్తి పదకోశాలు**

1) చేనేత వృత్తి పదకోశం
2) వ్యవసాయ వృత్తి పదకోశం
3) 1 , 2 4) 2 మాత్రమే

**46. చెప్పులను ఏ మాండలికంలో 'మెట్లు' అంటారు?**




1) పూర్వమండలం 2) మధ్య మండలం
3) ఉత్తర మండలం 4) దక్షిణ మండలం

**47. క్రిందివాటిలో ఏది భిన్నమైనది?**

1) మదుం 2) పూడిసిండు
3) భోగట్టా 4) నక్కు

**48. క్రిందివాటిలో సరైన అంశాన్ని గుర్తించండి**

1) మాండలికాల సరిహద్దులను గుర్తించండానికి 'మాండలిక పటాలు' ఉపయోగపడతాయి
2) ధ్వనులను ప్రధానంగా చేసుకొని గీచిన పటాలను 'ఫొనెటిక్ అట్లాసు' అంటారు
3) మాండలిక పటాలలో ప్రధానంగా కనిపించేవి 'వ్యవహార విభజన రేఖలు'.
4) పైవన్నీ సరైనవే

**49. 'మండలం' అనేది ఏ భాషాపదం?**

1) కన్నడ 2) ఉర్దూ
3) సంస్కృతం 4) మరాఠీ

**50. క్రిందివాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి**

1) మండలము అనగా అర్థం 'దేశ భాగము'
2) ఒక జాతి ప్రజలను కానీ, సంఘాన్ని కానీ మండలం అంటారు
3) జిల్లా, రాశి, సమూహం, గుంపు అనేవి మండలానికి పర్యాయ పదాలు
4) పైవన్నీ సరైనవే

**51. మాండలికాన్ని 'మాండలిక భాష' అని వ్యవహరించినవారు ఎవరు?**

1) భద్రిరాజు కృష్ణమూర్తి
2) వేదం వేంకటరాయ శాస్త్రి
3) లంకసాని చక్రధరరావు
4) చిలుకూరి నారాయణరావు

**52. మాండలిక భాష కు పర్యాయ పదాలను గుర్తించండి**

1) ఉపభాష 2) ప్రాదేశిక భాష
3) ప్రాంతీయ భాష 4) 1, 2 , 3

**53. మాండలికాల వల్ల ప్రయోజనాలేవి?**

1) మాండలికాలు భాషకు సజీవ చిహ్నాలు.
2) భాషా స్వరూపాన్నీ, భాషా చరిత్రనూ మాండలికాలు వల్ల తెలుసుకోవచ్చు
3) మాండలికాలు భాషకు సౌందర్యాన్ని, వైవిధ్యాన్ని పెంపొందిస్తాయి
4) పైవన్నీ సరైనవే

**54. ప్రజల మధ్య వ్యవహార ప్రాభల్యం సన్నగిల్లడం వల్ల ఏర్పడే మాండలికాలు**

1) సామాజిక మాండలికాలు
2) చారిత్రక మాండలికాలు
3) ప్రాంతీయ మాండలికాలు
4) జీవశాస్త్రానుసార మాండలికాలు

**55. ఈ మాండలికాలను 'స్థల మాండలికాలు' అంటారు**

1) సామాజిక మాండలికాలు
2) ప్రాంతీయ మాండలికాలు
3) చారిత్రక మాండలికాలు
4) జీవశాస్త్రీయ మండలికాలు

**56. వ్యక్తులు పుట్టి పెరిగిన ప్రాంతాల ఆధారంగా ఏర్పడిన మాండలికాలు**

1) సామాజిక మాండలికాలు
2) ప్రాంతీయ మాండలికాలు
3) చారిత్రక మాండలికాలు
4) జీవశాస్త్రీయ మాండలికాలు

**57. వర్గ మాండలికం, కుల/వర్ణ మాండలికం, వైయుక్తిక మాండలికం అనేవి ఈ మాండలికం పరిధిలోకి వస్తాయి**

1) సామాజిక మాండలికాలు
2) ప్రాంతీయ మాండలికాలు
3) చారిత్రక మాండలికాలు
4) జీవశాస్త్రీయ మాండలికాలు

**58. క్రిందివాటిలో సత్యప్రవచనంను గుర్తించండి**

1) భారతదేశంలో మాత్రమే కులమాండలికాలు ఉన్నాయి.
2) ప్రపంచంలో ఏ ఇతర భాషలో కూడా కులమాండలికాలు లేవు
3) 1,2 రెండూ సరైనవే
4) రెండూ సరికావు

**59. 'త్రాసు' పదం ఇక్కడ కనిపిస్తుంది**

1) నన్నయ భారతంలో
2) తిక్కన భారతంలో
3) ఎఱ్ఱన భారతంలో
4) మారన మార్కండేయ పురాణం

**60. త్రాసు పదానికి మరోరూపం 'తరాజు'. ఈ తరాజు పదం ఈ మండలంలో కనిపిస్తుంది**

1) ఉత్తర మండలంలో
2) పూర్వ మండలంలో
3) దక్షిణ మండలంలో
4) మధ్య మండలంలో

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 36)3 | 37)1 | 38)1 | 39)1 | 40)4 |
| 41)4 | 42)3 | 43)3 | 44)1 | 45)3 |
| 46)4 | 47)2 | 48)4 | 49)3 | 50)4 |
| 51)2 | 52)4 | | | |
| 53)4 | 54)3 | | | |
| 55)2 | 56)2 | | | |
| 57)1 | 58)3 | | | |
| 59)2 | 60)2 | | | |



నుమన్ సేపాన, M.A,B.Ed
విషయ నిపుణులు
శ్రీకాకుళం జిల్లా

## ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైంటేబుల్ -2026

ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి, సెకండ్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోజు లాంగ్వేజ్ పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయి. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ప్రారంభమై 10వ తేదీతో ముగుస్తాయి.

**ఏపీ ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షల షెడ్యూల్ 2026**

ఫిబ్రవరి 23న లాంగ్వేజ్ పేపర్ 1
ఫిబ్రవరి 25న ఇంగ్లీష్ పేపర్ 1
ఫిబ్రవరి 27న హిస్టరీ పేపర్ 1
మార్చి 2న మ్యాథ్స్ పేపర్ 1
మార్చి 5న బయాలజి పేపర్ 1
మార్చి 7న ఎకనామిక్స్ పేపర్ 1
మార్చి 10న ఫిజిక్స్ పేపర్ 1
మార్చి 12న కామర్స్ పేపర్ 1



మార్చి 14న సివిక్స్ పేపర్ 1
మార్చి 17న కెమిస్ట్రీ పేపర్ 1
మార్చి 20న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / లాజిక్ 1 పరీక్ష
మార్చి 24న మోడ్రన్ లాంగ్వేజ్ / జియోగ్రఫీ 1

**ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల షెడ్యూల్ 2026**

ఫిబ్రవరి 24న లాంగ్వేజ్ పేపర్ 2
ఫిబ్రవరి 26న ఇంగ్లీష్ పేపర్ 2
ఫిబ్రవరి 28న హిస్టరీ / బోటనీ పేపర్ 2
మార్చి 3న మ్యాథ్స్ పేపర్ 2 ఎ / సివిక్స్ 2
మార్చి 6న జువాలజి 2 / ఎకనామిక్స్ 2
మార్చి 9న మ్యాథ్స్ పేపర్ 2 బి
మార్చి 11న ఫిజిక్స్ / కామర్స్ / సోషియాలజీ / మ్యూజిక్ 2
మార్చి 13న ఫిజిక్స్ 2
మార్చి 16న మోడ్రన్ లాంగ్వేజ్ / జియోగ్రఫీ 2
మార్చి 18న కెమిస్ట్రీ 2
మార్చి 23న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / లాజిక్ 2

## రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ప్రభాకర్



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల ఖోఖో అసోసియేషన్ జిల్లా సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రభాకర్ చేస్తున్న సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ఖోఖో అసోసియేషన్ వారు రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ప్రభాకర్ ని ఎన్నుకున్నారు. 1993 సంవత్సరంలో ఆళ్లగడ్డ లో ఖోఖో ను ప్రారంభించిన ప్రభాకర్ 2025 వరకు నిరంతరముగా ఖోఖో క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో ఎంతోమంది క్రీడాకారులను ఆడించడంతోపాటు తన విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులుగా, డాక్టర్స్, పోలీస్ వ్యవస్థలోనూ , ఆర్మీ రంగంలో నూ వివిధ రంగాలలో స్థిరపడ్డారు. ప్రభాకర్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆయన శిష్య బృందం కోరారు.

### విద్యార్థులు సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి ..సిడిపిఓ తేజేశ్వరి




**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** విద్యార్థులు సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిడిపిఓ తేజేశ్వరి అన్నారు. మండలంలోని కోట కందుకూరు గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల సంరక్షణ మరియు సైబర్ నేరాలు బాల్య వివాహాలపై అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ బాల్య వివాహాల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని దీనిపై ఫోక్సో యాక్ట్ క్రింద కేసు నమోదు చేయవచ్చునని దాని ద్వారా పిల్లల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది కాబట్టి బాల్య వివాహాలు చాలా వరకు నిర్మూలించాలన్నారు. సెల్ ఫోన్‌లోకి దూరంగా ఉండి చదువు పట్ల శ్రద్ధ వహించి మీ భవిష్యత్తును మీరే విజయవంతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అనంతరం స్కూల్ పిల్లలతో షేక్ షాహిన్ మరియు వారి టీం కలిసి మొక్కలను నాటారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, స్కూల్ ప్రిన్సిపాల్ రాజు, అంగన్వాడి కార్యకర్తలు, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామంలో సంచార చికిత్స కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు సూచనలు, సలహాలు చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ భగవాన్ దాస్ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, మంచినీరు అధికంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో హుసేన్‌రెడ్డి, సూపర్ వైజర్ నరసింహారావు, ఏఎన్ఎం హేమలత, ఎంఎల్‌హెచ్‌పీ ప్రమీళ, 104 డీఈవో సుభాషిణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అక్రమ పెన్షన్ మంజూరు చేస్తే చర్యలు తీసుకుంటాం

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** అక్రమ పెన్షన్లు మంజూరు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ గీతావాణి పేర్కొన్నారు. సోమవారం ఎంపిడిఓ మాట్లాడుతూ, అట్టేకల్లు గ్రామానికి చెందిన వీరేష్‌కు 45సంవత్సరాలు ఉంటే ఆధార్‌కార్డులో 66 సంవత్సరాలు చేసుకొని వృద్ధాప్యపింఛన్ పొందాడు. ఈ విషయంపై ఎంపిడిఓకు కూడ అర్జీ ఇచ్చినా, సమాచారం ఇవ్వకుండా రాజకీయ పలుకుబడితో వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయడం ఎంతవరకు సమాంజసమన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తప్పుడు ఆధార్ కార్డులో నమోదు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## శ్రీభగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటు

**– నూతన కమిటీ ఎన్నిక**


జిల్లా అధ్యక్షులను సన్మానిస్తున్న ఉప్పర కులస్థులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామంలో ఉప్పరవాసుల కుల బాంధవుడైన భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు కృషిచేస్తామని జిల్లా ఉప్ప సంఘం నాయకులు గోనబావి గోపాల్, కార్యదర్శి వీరేంద్ర, సజ్జలగుడ్డం ఉప్పరసంఘం నాయకులు బసవరాజు, హనుమంతు అన్నారు. సోమవారం సజ్జలగుడ్డం గ్రామ ఉప్పరసంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధక్షులుగా హనుం తు, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, ట్రెజరరీగా నెట్టెకంటయ్య, గౌరవ అధ్యక్షులు శివానంద ప్ప, బసవరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టారు. అలాగే జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గోనబావి గోపాల్, వీరేంద్ర అనేవారికి పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. ఉప్పర కులస్థులు ఐక్యంగా ఉండాలని, అన్నిరంగాలలో రాణించాలని వారు సూచించారు. ఆటో ఆంజనేయులు, హనుమేష్, నాగరాజు పాల్గొన్నారు.

## కాటసానిని విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోండి

**ః– కాటసాని హయాంలోనే పాణ్యం అభివృద్ధి**
**ః– ఓర్వకల్లు వైసిపి నాయకులు**


మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ ః** ఓ టిడిపి నాయకుల్లారా మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రాంభూపాల్ రెడ్డిని విమర్శించే ముందు మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఓర్వకల్లు మండల వైసిపి నాయకులు, జడ్‌పిటిసి రంగస్వామి గౌడ్, ఎంపిపి తిప్పన్న, రమేష్, ఉప్పలపాడు దొమ్మరి మధు, పూడిచెర్ల సోమశేఖర్‌లు అన్నారు. సోమవారం కల్లూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం ఓర్వకల్లు మండల కేంద్రంలో టిడిపి నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి కాటసానిని విమర్శించారని, కాటసానిని విమర్శించే ముందు టిడిపి నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. రైతులను కమీషన్ల కోసం తప్పు దారి పట్టించి వారి వద్ద 50 శాతం కన్నా ఎక్కువగా కమీషన్ తీసుకుంటున్న పాలకొల్లు సుధాకర్‌రెడ్డి విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాలలో ప్రజల వద్దకే పాలన అందించేందుకు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి కరోనా సమయలలో కూడా సంక్షేమ పథకాలను ఆగకుండా అభివృద్ధి చేశామన్నారు. పాఠశాలలను డిజిటలైజేషన్ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత వైసిపి పార్టీదేనని అన్నారు. మైనింగ్‌లో రాయల్టీ ఎవరికివెళుతుందనిడిఆర్‌డిఓలో భూములు కోల్పోయిన నిజమైన రైతులకు న్యాయం చేయాలని భూపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు వివరించారన్నారు. బినామీల పేర్లు పెట్టుకుని వాటిని కాజేయాలని కమీషన్లను తీసుకోవడానికి చూస్తుంది మీరు కాదా అని అన్నారు. మీరు చేస్తున్న అన్యాయాలను అడ్డు చెప్పినందుకే పార్టీ మారి నేడు కాటసానిని విమర్శిస్తున్నారని మీ అక్రమ సంపాదనకు చరితమ్మ కూడా అడ్డు చెబితే గౌరు చరితారెడ్డిని కూడా విమర్శిస్తారని, ఇలాంటి వారిని ఎమ్మెల్యే గౌరు చరిత గమనించాలని అన్నారు. వైసిపి నాయకులు పాలకొలను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు టిప్పర్‌లో మంటలు


మంటల్లో కాలుతున్న టిప్పర్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ప్రమాదవశాత్తు టిప్పర్‌లో మంటలు చెలరేగిన సంఘటన తాలుక పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల మేరకు జగన్నాథ గట్టు నుండి సూరత్ నేషనల్ హైవేకు గరుసు తోలుతున్న ఏపి 39యుఎం 8939అను నెంబర్ గల టిప్పర్ నిడ్జూరు నుండి ఎదురూరుకు వెళ్లే రోడ్డులో టిప్పర్ సైలెన్స్ నుంచి మంటలు అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీనిని గమనించిన డ్రైవర్ శివ మాధవ్ వెంటనే టిప్పర్‌ను ఆపి పరారయ్యాడు. తాలుక పోలీసులు ఫైర్ ఇంజన్‌కు ఫోన్ చేయడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పడంతో భారీ ప్రమాదమే తప్పింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం విచారణ కొనసాగిస్తున్నట్లు తాలుక పోలీసులు తెలిపారు.

## నగరాభివృద్ధికి పెద్దపీత

(మొదటి పేజీ తరువాయి)

దీంతో స్థాయి సంఘం సమావేశం 10రోజులు వాయిదా పడింది. స్థాయి సంఘం సమావేశంలో మేయర్, కమీషనర్‌లు 22అంశాలను ప్రవేశపెట్టగా వాటిలో కేవలం 4తీర్మాణాలకు ఆమోదం తె లుపగా, 18అంశాలను వాయిదా వేశారు. అయితే స్టాండింగ్ కమిటీ సభ్యులను సూర్య పత్రిక వివరణ కోరగా అభివృద్ధికి మేమెప్పుడు ఆటంకం కాదని, నగర అభివృద్ధి కోసం మంత్రి టీజీ భరత్, మేయర్ బివై రామయ్య, కమీషనర్ విశ్వనాథ్‌లు ఎంతో ప్రాముఖ్యతనిస్తున్నారని, దానికి ఎప్పుడు మేము వ్యతిరేకం కాదన్నారు. పనులు జరిగి బిల్లులు వచ్చిన వాటికి ఇప్పుడు ఆమోదం తెలపమనడం తమను ఎంతో బాధించిందని, మాకు ఒక్కమాట కూడా చెప్పకుండా పనులన్నీ పూర్తయిన తర్వాత ఆమోదం తెలపాలని చెప్పడం ఏ జీఓలో ఉందని ప్రశ్నించారు. మాతో సంబంధం లేకుండా పనులు కొనసాగినప్పుడు మమ్మల్ని ఎందుకు సంఘ సభ్యులుగా నియమించారో అర్థం కావడం లేదని వారు వాపోయారు.

**ఆమోదం పొందిన తీర్మాణాలు ః** సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం వీధికుక్కల ఆశ్రమ కేంద్రం(స్టెరిలైజేషన్ సెంటర్), కల్లూరు మండలం బస్తిపాడు గ్రామ సరిహద్దు గోడతో కూడిన శాశ్వత ఆశ్రయం నిర్మించేందుకు రూ.25లక్షలు కేటాయించారు. అలాగే అదే ప్రాంతంలో బస్తిపాడులో వీధి పశువులు, జంతువుల కోసం జిఐ షెడ్డు, సరిహద్దు రక్షణ గోడ, సరిహద్దు రక్షణ అవసరమైన సౌకర్యాలతో కూడిన ప్రత్యేక ఆశ్రయం ఏర్పాటుకు రూ.25లక్షలు కేటాయింపు, బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగింపు, డిమోలేషన్ స్క్వాడ్‌ను కాంట్రాక్టు ప్రాతిపదికన 12మందికి 1-4-2025 నుండి 31-3-2026వరకు ఏడాది వేతనాలు రూ. 35లక్షలు మాత్రమే కేటాయించిన వాటికి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాండిం గ్ కమిటీ సభ్యులు మునెమ్మ, నారాయణరెడ్డి, వై వెంకటేశ్వర్లు, షేక్ అహ్మద్, సాంబశివరా వు, అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డా. నాగశివప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్‌ఓ జునైద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐగాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి

(మొదటి పేజి తరువాయి)

సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీఆర్వో రామునాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అవసరమైన ప్రవర్తనా నియమాలు, సిసిఎ రూల్స్ వంటి కోర్సులు ఈయాప్ ద్వారా వీడియో రూపంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీడియో చూసిన తరువాత వచ్చే ప్రశ్నలకు సమాధానం ఇస్తే ఉద్యోగి పేరుతో సర్టిఫికెట్ జారీ అవుతుందని చెప్పారు. ఈ అంశంపై రానున్న కలెక్టర్ల సమావేశంలో కూడా చర్చ జరగనున్నందున, జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ప్రయోజనం పొందాలని సూచించారు. ఐగాట్ కర్మయోగి యాప్‌లో ఉద్యోగుల పురోగతిని సిఎఫ్ ఎంఎస్ ఐడిలకు అనుసంధానం చేయడంతో పాటు వార్షిక ఇంక్రిమెంట్ల మంజూరుపై కూడా ఇది ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ కార్యాలయాన్ని వందశాతం ఈ ఆఫీస్ అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. అపార్ ఐడి పురోగతిని వేగవంతం చేయాలని పేర్కొన్నారు. బేతంచెర్ల, జూపాడుబంగ్లా, శ్రీశైలం మండలాల్లో పురోగతి చాలా తక్కువగా ఉందని వెల్లడించారు. విద్యాశాఖ 95శాతం, ఇంటర్ శాఖ 90శాతం లక్ష్యాన్ని సాధించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు.

**సచివాలయ సేవల్లో పురోగతి సాధించి ప్రజలకు సేవలు అందించాలి:** జిల్లాలోని సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించి పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఈఓఆర్‌డీలతో గ్రామ సచివాలయ సర్వీసులు, స్వామిత్వ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిటిజన్ ఈకేవైసీ విషయంలో నంద్యాల అర్బన్, పాములపాడు, పగిడ్యాల, కొత్తపల్లి, బండి ఆత్మకూరు, కొలిమిగుండ్ల, శిరివెళ్ళ, చాగలమర్రి, బనగానపల్లె, ఆత్మకూరు మండలాల్లో పురోగతి తగ్గిందని, ఈనెల 12లోపు పెండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి వ్యవసాయ క్షేత్రాల్లో ఉండే సూక్ష్మ కీటకం కాటు వల్ల వస్తుందని చర్మంపై నల్ల మచ్చ, దద్దుర్లు, తీవ్రమైన జ్వరం, నీరసం, తలనొప్పి, వణుకు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయని కలెక్టర్ వివరించారు.

సూర్య

మంగళవారం | 09 డిసెంబరు 2025

# యువతకు ఉద్యోగాలు కల్పించే చర్యలు చేపడుతున్నాం

**ః– రాష్ట్ర మంత్రి టీజీ భరత్**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు 20లక్షల ఉద్యోగాలు కల్పించే చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం కర్నూలు కెవిఆర్ కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన జాబ్ మేళాను మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగులు కల్పించే ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నామన్నారు. సెయింట్ జోసెఫ్ కళాశాలలో గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో 950మందికి పైగా ఉద్యోగాలు సాధించారని ప్రస్తుతం 1550ఉద్యోగాలను 21సంస్థల ద్వారా కల్పించే చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ 1550ఉద్యోగాలను మీరు సాధించాలని యువతకు తెలిపారు. ఓర్వకల్ హబ్‌లో రూ.10వేల కోట్ల పెట్టుబడులతో కంపెనీలు వస్తున్నాయని వాటిలో ఉద్యోగాలు సంపాదించడానికి మీకు విద్యార్హత, నైపుణ్యం ఉండాలని ఆ దిశగా అడుగులు వేసి ఉద్యోగాలు సాధించాలన్నారు. రూ.500కోట్ల పెట్టుబడులతో డ్రోన్ పరిశ్రమ, ఫైవ్ స్టార్ హోటల్ వస్తున్నాయని వాటికి సంబంధించి నైపుణ్యం యువతకు కలిగి ఉండాలని కావున ఈ విధంగా ఉద్యోగాలు సాధించాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మైక్రో సాఫ్ట్ ఆఫీస్ కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంత్రి సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. అంతకుముందు కళాశాలలో పోలీసు వారు ఏర్పాటు చేసిన నగర ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మంత్రి పరిశీలించారు. అలాగే కళాశాల ఎన్‌సిసి బాలికా విద్యార్థులు నిర్వహించిన పెరేడ్ పరిశీలించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఆనంద్ రాజకుమార్, ప్రిన్సిపల్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి



పిజిఆర్ఎస్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే ప్రతి అర్జీ ప్రజల నమ్మకానికి నిదర్శనమని అందుచేత వాటిని అత్యంత ప్రాధాన్యతతో నాణ్యతతో నిర్ణీత వ్యవధిలో పరిష్కరించడం అధికారులు తమ బాధ్యతగా భావించాలని సూచించారు. ఈకార్యక్రమంలో 292 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పించారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత పెంచాలి

**ః– కలెక్టర్ డా.ఏ సిరి**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందే అర్జీల పరిష్కార ప్రక్రియ మరింత నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో ఆమె మాట్లాడుతూ నవంబరు నెలలో పరిష్కారం కాని అర్జీల శాతం తగ్గిందని, డిసెంబరులో దీనిని మరింత తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆదోని రెవెన్యూ అధికారి, వెల్దుర్తి, ఎమ్మిగనూరు తహశీల్దార్‌లు చూపిన పనితీరును ప్రశంసిస్తూ, జిల్లాలోని మిగతా శాఖల అధికారులు కూడా అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల తనిఖీని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో వీధి కుక్కల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశాలకు దిశానిర్దేశం చేశారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లోకి కుక్కలు రాకుండా ప్రహారీగోడలు లేదా సహజసిద్ధమైన కంచెలు ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి గృహాల వ్యర్థాలను బహిరంగంగా వేయకుండా మున్సిపల్ అధికారులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యాధికారులు తగినంత వాక్సిన్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. వెనుకబడి ఉన్న నియోజకవర్గాల్లో బూత్ స్థాయి అధికారులకు పునఃశిక్షణా తరగతులు నిర్వహించాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో పత్రాల అప్‌లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి నాసరరెడ్డి, డ్వామా పిడి వెంకట రమణయ్య, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, ఉపాధి కల్పన అధికారి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సిబ్బంది ప్రయాణీకుల మధ్య వాదోపవాదాలు

**– భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్ జామ్**

**– తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విద్యార్థులు, ప్రయాణీకులు**



గాజులపల్లి మెట్ట వద్ద ఆర్టీసీ బస్సును అడ్డంగా ఆపిన దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లె మెట్ట వద్ద ఆర్టీసీ సిబ్బంది ప్రయాణీకులతో వాదోపవాదాలకు దిగడం ఆర్టీసీ బస్సును అడ్డంగా ఆపేయడంతో ట్రాఫిక్‌కు భారీగా అంతరాయం ఏర్పడి ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సోమవారం నంద్యాల – గిద్దలూరు జాతీయ రహదారిలోని గాజులపల్లి పెట్రోల్ బంక్ వద్ద ప్రయాణీకులు చెయ్యి ఎత్తినా బస్సు ఆపకుండా వెళ్ళడం, మెట్ట వద్ద బస్సు ఆపడంతో ప్రయాణీకులు డ్రైవర్, కండెక్టర్లతో వాదోపవాదానికి దిగారు. బస్సు ఆపకుండా ఎందుకు వచ్చారంటూ ప్రయాణీకులు ప్రశ్నించడంతో పొంతనలేని సమాధానం చెప్పారని ప్రయాణీకులు చెప్పారు. ఆ బస్సు డ్రైవర్ మరో ఆరు బస్సులను నిలిపి వేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఈ ట్రాఫిక్ జామ్‌తో తీవ్రం ఇబ్బందులు పడ్డారు. మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డికి సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. దాదాపు 2 గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి సిబ్బందితో ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు. పెట్రోల్ బంక్ సమీపంలో స్టేజీ ఉన్నా బస్సు ఆపని ఆర్టీసీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.



ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయిన పాఠశాల వాహనాలు

# భారతదేశ అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు మాజీ ప్రధాని వాజ్‌పేయి

**– 13న నంద్యాలలో వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్ఠ**

**– బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు**



బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** భారతదేశ అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు, భారతదేశానికి దొరికిన ఆణిముత్యం భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు కొనియాడారు. నంద్యాల జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అటల్ బిహారీ వాజ్‌పేయి సందేశ యాత్రను ఆయనను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాలు ప్రతిష్టిస్తున్నామన్నారు. నంద్యాలలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఈనెల 13వ తేదీ శనివారం ఉదయం 9.30నిమిషాలకు మాజీ ప్రధాని వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి నేతలు తెలుగుదేశం, బీజేపీ, జనసేన నేతల సమన్వయంతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతం చేస్తామన్నారు. భారతదేశానికి దొరికిన ఆణిముత్యం భారతరత్న అటల్ అని కొనియాడారు. సాధారణ ఉపాధ్యాయ కుటుంబంలో 1925లో జన్మించారన్నారు. కుటుంబం అంతా సంఘ్ కార్యక్రమాల్లో పాల్గొంటూ మంచిపేరు తెచ్చుకోవడంతో స్వయం సేవక్ జాతీయ వాదిగా ఎదిగారన్నారు. సంఘ్‌కోసంపనిచేస్తున్న న్యాయవాదిగా చదువుకొనే రోజుల్లో ఆయనతో పాటు ఆయన తండ్రి సైతం న్యాయవాదిగా కళాశాలలో చేరడం అప్పట్లో చర్చనీయాంశంగా మారిందన్నారు. రాజకీయంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుని బీజేపీ ఆవిర్భవించడంతో ఆ పార్టీలో 1996లో ప్రధాని పీఠం అలంకరించి 13రోజులు ప్రధానిగా చేశారన్నారు. కార్గిల్ యుద్ధంలో ఆయన అనుసరించిన విధానాలు రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచిందన్నారు వరుసగా మూడుసార్లు ప్రధాని పీఠం అలంకరించి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు అన్ని జిల్లాల నుంచి తరలిరావాలని ఆయన కోరారు.

# వైభవంగా మండల శ్రీ స్వామి అయ్యప్ప విళక్కు పూజలు



ముస్తాబైన మూలవిరాట్ శ్రీ అయ్యప్ప స్వామి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం ఆవరణంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం శ్రీ అయ్యప్పస్వామి విళక్కు పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో పడిపూజకు అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈకార్యక్రమానికి నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష కేవలం భక్తి మార్గానికే పరిమితం కాదని దీక్షల్లో ఉన్న ప్రతి అయ్యప్ప మాలాదారణ భక్తులు సామాజిక సేవకు కూడా ముందుకు రావాలన్నారు. అయ్యప్ప దీక్షలో పాటించే కఠిన నియమాలు, పద్ధతులు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని ఈ నిష్ఠనే ప్రజా జీవితంలో కూడా పాటించాలన్నారు. నంద్యాల పట్టణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, దేవాలయాలకు ప్రజలు చూపే శ్రద్ధ, భక్తి అభినందనీయమన్నారు. 46వ మండల విళక్కు పూజలను శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజం సభ్యులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో పూజారి గోపిస్వామి, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నాగరాజు, లక్ష్మయ్య, కౌన్సిలర్ శ్యామ్ సుందర్‌లాల్, చలంబాబు, మధు, గురుస్వాములు పాల్గొన్నారు.



విళక్కు పూజకు హాజరైన భక్తులు

# మండలంలో మంచు కనువిందు

**-వాహనదారులు జాగ్రత్త**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో సోమవారం ఉదయం మంచు కమ్మేసింది.ఏపీ లోని ఏజెన్సీ ప్రాంతంలో కనిపించే దృశ్యం సోమవారం మండలంలో కనిపించి చూపరులను ఆకర్శించింది. మరోపక్క మంచు కమ్మెయడంతో వాహనదారులకు తీవ్ర అంతరాయం కలిగింది.ఎదుటి వాహనాలు లైటింగ్ వేసుకొని దగ్గరకు వస్తే తప్పు కనిపియ్యడం లేదు అందుకు వహానాదారులు వేగం తగ్గించి సురక్షితంగా ప్రయాణించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



ఉదయం ఏడు గంటల సమయంలో కనిపించిన మంచు దృశ్యం